# తెలంగాణ జైత్రయాత్ర 2023

కేసీఆర్ వస్తే పెరుగుతుంది పెన్షన్
విపక్షాల గుండెల్లో మొదలైంది టెన్షన్
-ఉప్పల ఫణీంద్ర

సబ్బండవర్గాల సంక్షేమ సర్..కారు
వెంట నడుద్దాం ఇంకోమారు
-బి.అనసూయ

తెలంగాణలో కారు జోరు
ముచ్చటగా మూడోసారి సారు
ప్రతిపక్షాల గుండెల్లో హోరు
విపక్ష నేతలు అవుతున్నారు బేకారు
-గడ్డం శరత్‌బాబు

**91827 77222**

హ్యాట్రిక్ ఎలక్షన్- హ్యాట్రిక్ కేసీఆర్ కాన్సెప్ట్‌తో అసెంబ్లీ ఎన్నికల స్పెషల్ 'తెలంగాణ జైత్రయాత్ర'కు మీ నినాదాలు పంపాల్సిన వాట్సాప్ నెంబర్ ఇదీ.. మీ పేరు పంపడం మర్చిపోకండి.

## నాడు-నేడు

• 'గండి' పడిన పాలన..



ఇక్కడ ఒక అందమైన చెరువుండేది. కొండకోనల మధ్య సముద్రంలా విశాలంగా నిండైన నీళ్లతో ఉండటంతో అక్కడి వాళ్లంతా ప్రేమగా 'మహా సముద్రం' అని పిలుచుకునేవాళ్లు. ప్రకృతి వైపరీత్యాల వల్ల దానికి గండి పడింది. అక్కడి నీళ్లన్నీ పల్లపు ప్రాంతానికి వెళ్లిపోయాయి. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం ఉమ్మాపూర్ గుట్టల్లో సహజసిద్ధంగా ఏర్పడిన మహాసముద్రం చెరువు ముచ్చట ఇది. ఆ గండిని పూడ్చాలని మూడు దశాబ్దాల పాటు హుస్నాబాద్ ప్రాంత ప్రజలు అప్పటి సమైక్య ప్రభుత్వాలకు మొరపెట్టుకున్నారు. కానీ పని కాలేదు. ఆనాటి గండిపడిన పాలనకు తార్కాణం ఈ చిత్రం.

• 'మహా సముద్రమంత' ఆలన..



నీరుంటేనే ఊరు... అన్న ఆలోచన కేసీఆర్‌ది. అందుకే ఆయన ముఖ్యమంత్రి అయ్యాక మహా సముద్రం గండి ప్రాంతాన్ని సందర్శించారు. అదేచోట సహపంక్తి భోజనాలు చేశారు. అక్కడ నిర్వహించిన సభలోనే గండిని పూడ్చడానికి రూ.3.75 కోట్లు మంజూరు చేశారు. రెండున్నరేండ్లలో కట్ట పనులన్నీ చకచకా పూర్తయ్యాయి. ఇప్పుడా చెరువు మినీ రిజర్వాయర్‌గా రూపాంతరం చెందింది. చుట్టుపక్కల ఉన్న 20 గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగేందుకు కారణమయ్యింది. పర్యాటకులనూ ఆకర్షిస్తున్నది. దీంతో, చెరువులోని నీళ్లలాగే రైతన్నల గుండెలూ ఆనందంతో ఉప్పొంగుతున్నాయి.

సెలబ్రిటీ స్పెషల్

## న్యూయార్క్‌లో ఉన్న అనుభూతి

### హైదరాబాద్ డెవలప్‌మెంట్‌పై డైరెక్టర్ వేణు ఊడుగుల

పదేండ్లుగా తెలంగాణ ప్రగతి పథంలో పరుగులు పెడుతున్నదని, దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నదని అంటున్నారు యువ దర్శకుడు వేణు ఊడుగుల. నీది నాది ఒకే కథ, విరాటపర్వం చిత్రాలతో తెలుగు చిత్రసీమలో ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకున్న వేణు ఊడుగుల 'నమస్తే తెలంగాణ'తో తెలంగాణ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.



**ఈ పదేండ్ల కాలంలో తెలంగాణలో ఎలాంటి అభివృద్ధిని చూస్తున్నారు ?**

కేసీఆర్ సారథ్యంలో ఈ పదేండ్లలో తెలంగాణ రూపురేఖలే పూర్తిగా మారిపోయాయి. అన్ని రంగాల్లో ప్రగతి కనిపిస్తున్నది. మ్యానిఫెస్టోలో చెప్పకపోయినా రైతుబంధు వంటి పథకాన్ని ప్రవేశపెట్టి కేసీఆర్ రైతుబాంధవుడిగా నిలిచారు. ఈ పథకాన్ని దేశం మొత్తం అమలు చేస్తే దేశ ముఖచిత్రమే మారిపోతుంది. ఇప్పుడు రైతుబంధును దశలవారీగా 16 వేలకు పెంచాలని నిర్ణయించడం గొప్ప విషయం.

**హైదరాబాద్ నగరంలో మీరు గమనించిన మార్పులేంటి?**

ఈ పదేండ్లలో బెంగళూరు, చెన్నై వంటి నగరాలను అధిగమించి హైదరాబాద్ అభివృద్ధిలో దూసుకుపోతున్నది. గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, దుర్గంచెరువు తీగల వంతెన వద్దకు వెళ్లి చూస్తే న్యూయార్క్‌లో ఉన్నామనే అనుభూతి కలుగుతున్నది. కొత్తగా కట్టిన ఫ్లైఓవర్స్ వల్ల ట్రాఫిక్ స్మూత్‌గా సాగిపోతున్నది. ఇక శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వం రాజీలేని వైఖరిని అవలంబిస్తున్నది. ఈ పదేండ్లలో చిన్న అలజడి కూడా లేకుండా ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారు. హైదరాబాద్ డెవలప్‌మెంట్‌లో ఎక్కువ క్రెడిట్ కేటీఆర్‌కు ఇవ్వాలి. నగరానికి పెట్టుబడులను తీసుకొచ్చే విషయంలో ఆయన ఎంతో కృషి చేస్తున్నారు.

**గ్రామాల్లో జీవన ప్రమాణాలు ఎలా ఉన్నాయి ?**

కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణలో కరువు తీర్చింది. ఒకప్పుడు నీళ్లు లేక నెర్రెలు చాచిన నేలలు ఇప్పుడు పచ్చదనాన్ని సింగారించుకున్నాయి. ఏ ప్రాంతానికి వెళ్లినా కనుచూపు మేర పచ్చదనమే కనిపిస్తున్నది. వ్యవసాయ భూములు కోట్లు పలుకుతున్నాయి. ఒకనాడు ఒక పంటకే నోచుకోని తెలంగాణ రైతులు నేడు రెండు మూడు పంటలు పండించే దిశకు చేరుకున్నారు. మిషన్ భగీరథతో ఇంటింటికీ తాగు నీరు అందుతున్నది. మహిళలు నీళ్ల కోసం బిందెలు పట్టుకొని నడిచిన దృశ్యాలు గత కాలపు గుర్తులుగా మిగిలిపోయాయి.

**కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలలో మీకు బాగా నచ్చినదేమిటి?**

రైతుబంధు తర్వాత గర్భిణులకు న్యూట్రిషియన్ కిట్ అందించడం చాలా గొప్ప నిర్ణయం అనుకుంటున్నా. కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రతి పథకం ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరిచేవే. మానవీయ కోణంలో చేసే అభివృద్ధి ఎప్పుడైనా సత్ఫలితాలను అందిస్తుంది.

ద లీడర్..



## కార్మికుడే.. సేవకుడు..

### సాయం ఆయనకు వ్యసనం

### కోనప్ప సేవలకు జనం సలాం..

**కోనేరు కోనప్ప ప్రజల మనిషి. సాయం చేయడం ఆయనకు వ్యసనం సామాన్యుల వెన్నంటే ఉంటారు. ప్రజలకు ఏ ఆపద వచ్చినా తానున్నానంటూ ముందుకు వస్తారు. ఇతోధికంగా సాయం చేస్తూ ప్రజలందరికీ అండగా నిలుస్తున్నారు. ఒకప్పుడు కార్మికుడిగా పనిచేసిన ఆయనకు కార్మికులంటే ప్రాణం. గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారు. ఆయన చేస్తున్న సహాయానికి ప్రజలు ఫిదా అవుతున్నారు. కోనప్ప సేవలకు సలాం అంటున్నారు నియోజకవర్గ ప్రజలు.**

నియోజకవర్గంలో పేపర్ మిల్లు మూతబడితే ప్రభుత్వాన్ని ఒప్పించి ఐదేండ్లలోనే తెరిపించారు. మిల్లు మూతపడ్డప్పుడు కార్మికుల పిల్లల చదువులు ముందుకు సాగలేదు. అలాంటి పరిస్థితుల్లో వందలాది మంది విద్యార్థులకు ఫీజులు కట్టి విద్యాప్రదాత అయ్యారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రభుత్వం ద్వారా రూ.2.5 కోట్లు ఫీజులు కట్టించారు. కార్మికుల క్వార్టర్లకు ఉచితంగా విద్యుత్తు, నీటి సరఫరా చేయించారు. విద్యార్థులు ఇంగ్లిష్ సబ్జెక్టులో అత్యధికంగా ఫెయిల్ అవుతున్నారని గమనించిన ఆయన పరిష్కార మార్గాన్ని చూపించారు. ప్రత్యేకంగా ఇంగ్లిష్ పుస్తకాలను రూపొందించి విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. దీని ఫలితంగా విద్యార్థులు ఫలితాల్లో అగ్రస్థానంలో నిలిచారు. ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లలోని విద్యార్థులు చలికి తట్టుకోలేకపోవడం చూసి చలించి ఉచితంగా ఉలెన్ బ్లాంకెట్స్ అందజేశారు.

**ఆకలి తీరుస్తూ.. అండగా ఉంటూ..**

కోనప్ప ఇంటివద్దనే వంటలు చేస్తూ పేదల ఆకలిని తీరుస్తున్నారు. కాగజ్‌నగర్‌లో 7వేల లీటర్లు, హైదరాబాద్‌లో 4వేల లీటర్ల అంబలిని ఉచితంగా పంపిణీ చేశారు. నిత్యాన్నదానం చేస్తూ రోజూ 2వేల మంది కడుపులు నింపుతున్నారు. నియోజకవర్గంలోని గర్భిణులకు 2 కిలోల బెల్లం, పల్లిపిండి, రాగిపిండిని ఉచితంగా అందిస్తున్నారు. ప్రభుత్వ దవాఖానకు వచ్చే వారికి ఉచితంగా భోజనాన్ని అందజేస్తున్నారు.



**సిర్పూర్.. సిరులపురంగా..**

సిర్పూర్ కాగజ్‌నగర్.. మహారాష్ట్రతో సరిహద్దు గల ప్రాంతం. అనేక విభిన్న ప్రత్యేకతలున్నాయి. తెలంగాణలో తొలి అసెంబ్లీ సెగ్మెంట్. 119 నియోజకవర్గాల్లో నంబర్ -1 సంఖ్య. ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే కోనప్ప కూడా నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నంబర్ వన్ స్థానంలో నిలుపడానికి కృషి చేస్తున్నారు. సిర్పూరును సిరులపురంగా అభివృద్ధి చేస్తున్నారు. ఒకప్పుడు సర్ సిల్క్స్‌మిల్లులో కార్మికుడిగా పనిచేసిన ఆయనకు కార్మికులంటే ప్రాణం. వందలాది కోట్లతో వంతెనలను నిర్మిచారు. ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరుసల రోడ్డు నిర్మించారు. ప్రతి గ్రామానికీ తాగునీటి వసతిని కల్పించారు. కాగజ్‌నగర్‌లో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయించారు. ప్రత్యేక నిధులతో మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచారు. ప్రజాఆశీర్వాదాన్ని కోరుతున్నారు.

## కోమటిరెడ్డి కోతలు.. కంచర్ల చేతలు..



నల్లగొండ నగారా

### నీలగిరిపై అభివృద్ధి జెండా

ఐదేండ్లలోనే అరవై ఏండ్ల ప్రగతి • నల్లగొండకు చేరిన ఐటీ ఇండస్ట్రీ

**'మాటలు కోటలు దాటుతాయి కానీ చేతలు గడప కూడా దాటవు' అనే సామెత కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి అతికినట్టు సరిపోతుంది. నోరు తెరిస్తే నల్లగొండకు తానే బ్రాండ్ అని కోమటిరెడ్డి గొప్పలు చెప్పుకుంటారు. అవకాశం దొరికితే రాష్ట్రాన్నే పాలించాలని కలలు కంటారు. కానీ, నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నల్లగొండ నియోజకవర్గానికి ఆయన చేసింది ఏమీ లేదు.**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కంచర్ల భూపాల్‌రెడ్డి గెలిచిన తర్వాత నల్లగొండ నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు. ఐదేండ్లలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దారు. నల్లగొండ అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపారు. నిధుల వరద పారించారు. నల్లగొండకు ఐటీ ఇండస్ట్రీ వచ్చింది. ఇక్కడి బిడ్డల భవిష్యత్తుకు భరోసా దక్కింది.**



నల్లగొండలో ఆధునీకరించిన క్లాక్‌టవర్ సెంటర్

దశాబ్దాల నుంచి నల్లగొండ పట్టణం జిల్లా కేంద్రంగా కొనసాగుతున్నది. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరాల్లో ఒకటిగా ఎదిగేందుకు నల్లగొండకు అవకాశం ఉన్నా నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్న వెంకట్‌రెడ్డి పట్టించుకోలేదు. మంత్రిగా పని చేసినా, పదేండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా ఆయనతో నల్లగొండకు ఒరిగింది ఏమీ లేదు. కోమటిరెడ్డి హయాంలో 20 ఏండ్లలో నల్లగొండ నియోజకవర్గానికి దాదాపు రూ.300 కోట్లు ఖర్చు చేయగా.. గత ఐదేండ్లలోనే కంచర్ల భూపాల్‌రెడ్డి ఎమ్మెల్యేగా రూ.1800 కోట్లతో నల్లగొండ అభివృద్ధి జరిగింది.

**ఇది చేతల ప్రభుత్వం**

నల్లగొండకు మెడికల్ కళాశాల తెస్తానని ప్రతి ఎన్నికల్లో కోమటిరెడ్డి హామీ ఇచ్చి ఓట్లు వేయించుకొని నెరవేర్చలేదు. కానీ, కేసీఆర్ ప్రభుత్వం రూ.110 కోట్లతో ప్రభుత్వ మెడికల్ కళాశాలను నిర్మిస్తున్నది. 2009లో కోమటిరెడ్డి ఐటీ శాఖ మంత్రిగా ఉండి నల్లగొండకు ఐటీ హబ్ తెస్తానని మాట ఇచ్చి తప్పారు. ఇప్పుడు కేసీఆర్ ప్రభుత్వం నల్లగొండలో రూ.50 కోట్లతో ఐటీ టవర్ నిర్మించింది. పట్టణంలో ప్రధాన రోడ్లను విస్తరించి, ముఖ్య కూడళ్లను సుం దరీకరిస్తానని ప్రతి ఎన్నికలోనూ కోమటిరెడ్డి హామీ ఇచ్చి చేతులెత్తేశారు. కంచర్ల దాదాపు రూ.250 కోట్లతో రోడ్ల విస్తరణ, కొత్త రోడ్ల నిర్మాణం, ఫ్లైఓవర్, ఫుట్‌ఓవర్, బ్రిడ్జిల నిర్మాణాన్ని చేపట్టారు. ప్రముఖుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. స్వాగత తోరణాలు నిర్మించారు. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేశారు. ఈ పనులతో నల్లగొండ పట్టణానికి కొత్త శోభ వచ్చింది.



పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో నిర్మించిన ఐటీ టవర్

**అభివృద్ధి బాట పట్టిన గ్రామాలు**


స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద నల్లగొండకు కేసీఆర్ ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయించింది. ఈ నిధులతో మొదటిదశ రోడ్ల నిర్మాణం జరిగింది. రూ.19.8 కోట్లతో రెండో దశ రోడ్ల నిర్మాణం చేపట్టారు. రూ.10 కోట్లతో పట్టణంలో వరద నీటి కాల్వలను నిర్మిస్తున్నారు. రూ.4కోట్లతో మామిడాల వాగుపై బ్రిడ్జి ఏర్పాటవుతున్నది. రూ.4.5 కోట్లతో వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్, రూ.3 కోట్లతో వైకుంఠధామం, రూ.18 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్రమబద్ధీకరణ పనులు పూర్తయ్యాయి. నియోజకవర్గంలోని ప్రతి వీధిలో బీటీ లేదా సీసీ రోడ్లు వేయించారు. నల్లగొండ పట్టణంలో రూ.4 కోట్లతో పార్కులను, నీలగిరి అర్బన్ ఆక్సిజన్ పార్కును అభివృద్ధి చేశారు. ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్, ఓపెన్ జిమ్‌లు నిర్మించారు. తిప్పర్తి, కనగల్, నల్లగొండ మండలాల్లోని గ్రామాలు కూడా ఈ ఐదేండ్లలో బాగా అభివృద్ధి చెందాయి. మిషన్ భగీరథ కింద ఇంటింటికీ నీరందుతున్నది. ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ జరిగింది.

**మళ్లీ కారుదే గెలుపు**

20 ఏండ్ల తర్వాత మొదటిసారి 2018లో నల్లగొండ ప్రజలు కంచర్లను ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారు. ఈ ఐదేండ్లలో జరిగిన అభివృద్ధిని ప్రజలు చూస్తున్నారు. దీంతో ఈ ఎన్నికల్లోనూ ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌కే మద్దతు పలికే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

■ ఫన్‌టాస్టిక్

## అరెర్రె.. పెద్ద కష్టమే వచ్చిందే!



'హైదరాబాద్ పోంగనే ఎన్నికల కమిటీలతో సమావేశం అయితం' అని ఢిల్లీలో చెప్పిన విషయం కిషనాలు సారుకు పొద్దుగాల్లనే యాదికొచ్చింది. వెంటనే పీఏను పిలిశిండు.

*కిషనాలు:* ఎన్నికల కోసం మనం ఎన్ని కమిటీలు ఏశినం?

*పీఏ:* అవ్ సార్.. 14 కమిటీలు ఏశ్నిను

*కిషనాలు:* అందరినీ ఆఫీస్‌కు రమ్మను.

*ఢిల్లీ ఫోన్:* హలో... కిషనాలు జీ.. మ్యానిఫెస్టో రెడీ అయ్యిందా? ప్రింటింగ్‌కు పంపిద్దామా?

*కిషనాలు:* ఒక్క నిమిషం సార్ (ఫోన్ మ్యూట్‌ల పెట్టి పీఏతో.. మన మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్‌కు ఫోన్ చెయ్ అన్నడు)

పీఏ కండ్లు తేలేశిండు. అది.. అది.. అంటుంటే.. సారుకు డౌట్ కొట్టింది. వెంటనే ఫోన్‌లో 'సాబ్.. ఇక్కడ సిగ్నల్ ప్రాబ్లం ఉన్నది. మళ్లీ చేస్త' అని పెట్టేశిండు.

*కిషనాలు:* ఏమైంది పీఏ..

*పీఏ:* సార్.. మన మ్యానిఫెస్టో కమిటీకి వివేక్ చైర్మన్ ఉండె. ఆయన ఇయ్యాలనే మన పార్టీకి రాజీనామా ఇచ్చి.. కాంగ్రెస్‌కు పోయిండు.

(దెబ్బకు సారుకు దిమాక్ ఖరాబైంది. మరి మన మ్యానిఫెస్టో? మ్యానిఫెస్టో తయారు చేస్తున్నాం.. రావాలి.. మీకేం కావాలో చెప్పుకోవాలి.. అంటూ వివేక్ గతంలో ఇచ్చిన ప్రకటనలు, కొందరు వచ్చి మెమోరాండం ఇచ్చిన విషయాలు గుర్తుకొచ్చినయి)

*కిషనాలు:* ఆ మెమోరాండాలు, వేరే పార్టీల మ్యానిఫెస్టోలు పట్కరా. అందులో ఏరుకుందాం

*పీఏ:* అవన్నీ యాడున్నయో సార్. ఇప్పుడు వివేక్ సార్ ఫోన్ లిఫ్ట్ చేస్తలేడు.

*కిషనాలు:* పోనీ.. దానికి జాయింట్ కన్వీనర్ విశ్వేశ్వర్ రెడ్డి ఉన్నడు కదా. ఫోన్ కలుపు

*పీఏ:* మన పార్టీ జనసేనతో పొత్తు పెట్టుకునుడు మీద ఆయన అలిగిండు

*కిషనాలు:* సర్లే.. మిగిలిన 13 కమిటీలోల్లకు ఫోన్లు చేశినవా? మధ్యాహ్నం రమ్మన్నవా?

(పీఏ మళ్లీ తెల్లమొఖం వేశాడు)

*కిషనాలు:* మల్లా ఏమైంది! ఆ లిస్ట్ ఇటియ్యి, నేను పేరు చెప్తా... నువ్వు ఫోన్ కలుపు. ముందు, స్క్రీనింగ్ కమిటీకి ఫోన్ చెయ్యి.

*పీఏ:* సార్.. దాని చైర్మన్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎప్పుడో జంప్

*కిషనాలు:* సర్లే.. ప్రజలను డైవర్ట్ చేసే ఆందోళనల కమిటీ చైర్మన్‌కు కలుపు

*పీఏ:* సార్.. దాని అధ్యక్షురాలు విజయశాంతి తనకు టిక్కెట్ ఇస్తలేరని మన పార్టీమీదనే ఆందోళన చేస్తున్నది.

*కిషనాలు:* పోనీ.. హెడ్‌క్వార్టర్ కో ఆర్డినేషన్ కమిటీకి, ఎస్సీ నియోజకవర్గాల సమన్వయ కమిటీకి ఫోన్ చెయ్యి.

*పీఏ:* సార్.. మొదటి దానికి అధ్యక్షుడు నల్లు ఇంద్రసేనారెడ్డి. ఆయనకు గవర్నర్ పదవి ఇచ్చారు. ఎస్సీ నియోజకవర్గాల సమన్వయ కమిటీకి జితేందర్‌రెడ్డి చైర్మన్. ఆయన నాలుగైదు రోజుల నుంచి బయటికి వస్తలేడు. ఆయన కూడా జంప్ అయితడని టాక్ (సారు బుర్రబద్దలై తలగోక్కున్నడు)

*కిషనాలు:* ఇవన్నీ వద్దు.. మనం ఏశిన కమిటీలల్ల ఉన్నోళ్ల లిస్ట్ సదువు ఇగ.

*పీఏ:* సార్.. పబ్లిక్ మీటింగ్స్ కమిటీ చైర్మన్ బండి సంజయ్‌కి మనం ఫోన్ చేసే పరిస్థితి లేదు. ఎలక్షన్ కమిషన్ ఇష్యూస్ కమిటీ కన్వీనర్ కపిలవాయి దిలీప్ కుమార్ జంప్. హెడ్ క్వార్టర్స్ కో ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ బంగారు శృతి.... (ఇగ చాలు అని నెత్తి పట్టుకున్నడు. మెల్లెగా పీఏ దిక్కు చూసి..)

*కిషనాలు:* మొత్తం మీద నీకు ఏం అర్థమైంది?

*పీఏ:* ఏం అనుకోవద్దు సార్.. పట్టిపట్టి పంగనామాలు పెడితే గోడసాటుకు పోయి తుడుసుకున్నట్టు. టికెట్లు ఇస్తరో, ఇయ్యరో చెప్పకుండా పదవులు కట్టబెడితే పక్క పార్టీలకు పోయింద్రు. మన దాంట్ల కమిటీ పదవి ఇస్తే ఖతమే అనే టాక్ మొదలైంది.

**(అంతే.. ఖతం.. కిషనాలు సార్ రెండు జేబులల్ల చేతులు పెట్టుకొని.. నడుసుకుంట..!)**

... కాసాని మహేందర్ రెడ్డి